చుండు ఉన్నప్పుడు క్లినిక్ స్పెషల్ ఎందుకు వాడతానంటారా ? మరేదీ క్లినిక్ స్పెషల్ అంత బాగా పనిచేయదు గనక !

క్లినిక్ స్పెషల్ గొప్పగా పనిచేస్తుంది. ఎందుకంటే, అంతర్జాతీయ మన్నన పొందిన దీని ఫార్ములాలో 'పిరోక్టోన్' ఉంది. క్లినిక్ స్పెషల్ చుండుని, నేరుగా దాని మూలస్థానం నుంచే, అంటే తలచర్మం నుంచే సౌమ్యంగా వదిలించి విడదీస్తుంది. తలచర్మాన్నీ తలవెంట్రుకలనూ చుండు లేకుండా శుభ్రంగా ఉంచుతుంది.

క్లినిక్ స్పెషల్ పరీక్ష

మీకు చుండు ఉంటే ఈ పరీక్ష చేయండి. క్లినిక్ స్పెషల్ పనితనమేమిటో మీకే తెలుస్తుంది.


4 వారాలపాటు తల్లో ఒక వైపున ఏదైనా మామూలు షాంపూతో కడగండి.

మరోవైపున అంతే కాలంపాటు సౌమ్యంగా క్లినిక్ స్పెషల్ రుద్దండి.

4 వారాల తర్వాత

ఇటువైపున ఇంకా చుండు కనిపిస్తుంది.

ఇటువైపు చుండు మాయం. ఉన్నదల్లా మెత్తగా నిగనిగలాడుతూ గొప్పగా కనిపించే వెంట్రుకలు మాత్రం.



చుండు లేనప్పుడు క్లినిక్ స్పెషల్ ఎందుకు వాడతానంటారా?

సమాధానం సులభం. చుండు మళ్లీ రాకుండా అవుతుందిది. అంతేకాదు, నా వెంట్రుకలు గొప్పగా కనిపిస్తాయి కూడా. అందుకే నేనెప్పుడూ క్లినిక్ స్పెషల్ వాడుతాను

క్లినిక్ స్పెషల్ రెండు విధాలుగా పనిచేస్తుంది.

ఒకటి, ఇది తల చర్మంపైన గొప్పగా పనిచేసి చుండు లేకుండా ఉంచుతుంది. రెండు, దీని రిచ్ క్రీమీ కండీషనర్ వెంట్రుకలపైన పనిచేసి, అవి మెత్తగా నిగనిగలాడుతూ, నిజంగా గొప్పగా కనిపించేలా ఉంచుతుంది.

నేను క్లినిక్ స్పెషల్ వాడుతాను. చుండు ఉన్నప్పుడు, చుండు లేనప్పుడు.




క్లినిక్ స్పెషల్

యాంటీ డాండ్రఫ్ షాంపూ

HTA 2299

ఆరోగ్యవంతమైన శిరోజాలకై క్లినిక్ సంరక్షణ

హిందుస్తాన్ లీవర్ లిమిటెడ్ వారి విశిష్ట ఉత్పత్తి

# కొత్త రచయితలు

సాయంత్రం అయింది.

సూర్యాస్తమయం జరగబోతున్నట్టు' కిరణాలు ఏటవాలు తత్వాన్ని పెంచుకుంటున్నాయి. పొగ మంచులో తడిసినట్టు గాలి చల్లగా వీస్తూంది.

విశాలమైన ఆ మైదానంలో నేను మా ఫ్రెండ్స్‌తో కల్సి క్రికెట్ ప్రాక్టీస్ చేస్తున్నాను. ఇంటర్ మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న మేమందరమూ ప్రతి సాయంత్రమూ ఇలా చాలా రోజుల్నుంచి ప్రాక్టీస్ చేస్తున్నాం.

[redacted]

## లవ్ స్టోరీ

[redacted]

నేను మా టీం కెప్టెన్‌ని.

అయితే నా జీవితంలో మైలురాయి లాంటి ఒక సంఘటన అప్పుడు జరగబోతూందని ఆ నిమిషాన.. నాకు తెలీదు.

నేను ఫీల్డింగ్ చేస్తున్నాను. బ్యాటింగ్ చేస్తున్న వ్యక్తి బంతిని బలం కొద్దీ కొట్టాడు. బంతి మెరుపు వేగంతో నా వైపు వచ్చి నా చేతికి అందకుండా వెనక్కి వెళ్ళిపోయింది.

"ఫోర్" అని అంపైర్ గావుకేక పెట్టాడు.

నేను దాని వెనకే పరుగెత్తాను. కొంచెం సేపయ్యాక బంతి కన్పించలేదు. అక్కడంతా ముళ్ళూ, పిచ్చి చెట్లు పెరిగి వున్నాయి. వెతగ్గా, వెతగ్గా నిమిషం తరువాత కన్పించింది బంతి. నాకు నవ్వొచ్చింది.

"ఫోర్" పోయింది కాబట్టి సరిపోయిందిగానీ, లేకపోతే ఈ పాటికి ఇరవై రన్స్ చేసి వుండే వారు.

బాల్ తీసుకుని బలంగా వెనక్కి విసిరేశాను.

నేను వెనకా ముందూ చూడకుండా అలా

13-12-91 ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక

విసరటం నా పొరపాటే అని చెప్పాలి. సరిగ్గా అప్పుడే ఆ గ్రౌండ్‌లోకి అడుగు పెట్టిన ఒక అమ్మాయి కాలుకి తగిలింది బంతి.

ఆ అమ్మాయి సూటిగా చూసింది. బాధతో అందమైన కాటుక కళ్ళలో నీళ్ళు తిరిగాయి. బంతి చాలా బలంగా తగిలిందని తెలుస్తూనే వుంది. ఆమె బాధ ఉక్రోషంగా మారింది.

"కళ్ళు కన్పించటం లేదా?" ఆమె గొంతులో తీవ్రత.

"సారీ" చెప్దామని నేను గొంతు విప్పే లోపలే తిరిగి ఆమే అంది. "నీలాంటి వాళ్ళను చెప్పుతో కొట్టాలి" అని!

తల తిప్పి చూశాను.

"ఒక సారి కొట్టి చూడు, ఏం జరుగుతుందో తెలుస్తుంది" అన్నాను. ఆమె ఒక్కతి. మా గ్యాంగ్ పెద్దది. ఆమె మాట్లాడలేదు. తల దించుకుని వెళ్ళిపోయింది.

ఆ రోజు రాత్రి ఇంటికొచ్చినా, ఈ సంఘటన నన్ను నీడలా వెంటాడుతూనే వుంది. నేను అలా అనకుండా వుండాల్సింది. నన్ను ఆ పిల్ల జులాయి వెధవగా అపార్థం చేసుకుంటుందేమో? బలంగా వచ్చి తగిలిన బాల్ తాలూకు బాధనూ, మా ఎదురు సమాధానపు దాడినీ ఆమె ఎంత నిస్సహాయంగా భరించిందో తల దించుకుంటున్నప్పుడు ఆమె కళ్ళలో కన్పించింది. అదే నన్ను అమితంగా కదిలించింది.

ఆ తరువాత ఆమెను చాలా సార్లు చూశాను.

ఇది జరిగిన చాలా రోజులకు—

ఒకసారి—

ఆమెను కొంచెం దగ్గర నుంచి చూడటం సంభవించింది. తలెత్తి చూశాను. ఆమె కూడా, నావైపే చూస్తోంది. కళ్ళూ కళ్ళూ కలుసుకున్నాయి. ఆమె సన్నగా నవ్వింది. అంత అద్భుతంగా నవ్విన వాళ్ళు అంత వరకూ నాకెవరూ తెలీదు. వర్షం వెలిశాక భూమిని చూసి ఆప్యాయంగా ఆకాశం నవ్వినట్టుంది.

అంతే!

నాకు రెక్కలొచ్చినంత ఆనందమేసింది. ముఖ్యంగా నేను అందరి లాంటి జులాయి మనిషిని కాదని ఆమె గుర్తించి ఇచ్చిన బహుమతిగా ఆ 'నవ్వు'ను భావించాను.

ఈ విషయం నా క్లోజ్ ఫ్రెండ్ పాషకి చెప్పాను. ఇలాంటి సందర్భాలలో అతనే మాకు గురువు లాంటి వాడు.

"మరి పార్టీ ఎప్పుడిస్తావ్?" అన్నాను పాషా నా స్టోరీ అంతా విని.

"ఎందుకు?"

"ఆమె నిన్ను చూసి నవ్విందంటే నిన్ను ప్రేమిస్తున్నదనే అర్థం. మరి ఈ శుభ సందర్భంలో పార్టీ ఇవ్వాల్సిందే" అతను తీర్మానించాడు.

నేను ముందేమీ మాట్లాడలేదు. తలలో రక



కోరమాండల్
సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్

రకాల ఆలోచనలు. ఒక ఆడపిల్ల నన్ను ఇష్టప డుతూందా? నమ్మలేని నిజం! లక్ష వసంతాలు ఒకేసారి నా మీద కురిసినంత సంబరం కలి గింది. అయినా నన్ను చూసి నవ్వగానే దాన్ని ప్రేమ అనుకోవాలా? ఏదో క్యాజువల్‌గా నవ్వి వుండొచ్చు... అన్నీ సందేహాలే!

మొత్తంమీద ఆ నవ్వు ఆమె మీద ఇంట్రస్ట్ పెంచింది. నిదానంగా ఆమె వివరాలు సేకరిం చసాగాను.

ఆమె పేరు సవిత! ఎస్.ఎస్.సి. చదువు తూంది.

ఆ తరువాత మేం ఇద్దరం ఒకర్నొకరు చూసు కొనే వాళ్ళం. సంభాషణ దొర్లేది కాదు. కేవలం నేత్ర భాష!

అదే సమయంలో నా ఇంటర్ పరీక్ష పోయింది. ప్రేమవ్యవహారంలో గొంతు లోతు దిగబడి పోయిన నాకు అదొక బాధలా అనిపించలేదు. సవిత ఆలోచనల బంధనాల లోంచి మనసు బయట పడేది కాదు.

ఇది జరిగిన కొన్ని రోజులకు మా ఇంటి వాళ్ళు నా డయరీ చూశారు. నా రహస్యాలన్నీ తెల్సిపోయాయి. ఆ రోజు మా ఇంట్లో మహా సంగ్రామం జరిగింది. మా నాన్నగారు మౌనం గానే వున్నా, మిగతా వాళ్ళు రాత్రి బాగా పొద్దు పోయే వరకూ అరుస్తూనే వున్నారు.

గుండె రైలు కింద పెట్టినంత బాధ! "పెళ్ళి" అన్నది మామూలు విషయం కాదు. అందు లోనూ కులాంతర వివాహం.

అన్నింటికన్నా ముందు అసలామె నన్ను భర్తగా స్వీకరించడానికి ఇష్టపడుతుందో లేదో? ముందు ఈ విషయం తేల్చుకోవాలి. ఆమె నావైపు చూసి నవ్విన నవ్వునే నేను 'ప్రేమ'గా అపార్థం చేసుకుంటున్నానేమో అనే సందేహం. ఆ రాత్రి సరిగ్గా నిద్ర పట్టలేదు. తెగించి తటపటాయించి తడబడి రెండు ఉత్తరాలు రాశాను.

జవాబు రాలేదు.

కాలం నిదానంగా నడవ సాగింది. ఆమె ఇంటర్ లోకి వచ్చింది. నా ఇంటర్ మళ్ళీ పోయింది. నిజానికి నేనే పోగొట్టుకున్నాను. ఇద్దరం డిగ్రీలో కలవగలమని నా ఆశ!

ఆ సమయంలోనే నాకు రాజేష్‌తో పరిచయం అయింది. అమ్మాయిల కోసం బీట్లేయటాలూ, వాళ్ళ వెనక కామెంట్స్ చేస్తూ నడవడాలూ అతని హాబీలు. నిదానంగా అతని చెడు అలవాట్ల జాబితా పెరగటం తెలుస్తూంది. అయితే నాతో అతనికి పరిచయం ఏర్పడకముందు నుంచీ సవిత మీద అతనికి కన్ను వున్న దన్న విషయం అతని మాటల వల్ల తెలిసింది. నేను దిగ్భ్రాంతి చెందాను. షాక్!

నేను అతనికి నా కథంతా చెప్పాను. 'స్నేహి తుడు ప్రేమించిన అమ్మాయి కదా?' అనే ఆలోచన, మార్పు అతనిలో లేక పోవటం గమ నించాను. ఇటు మాయింట్లో నా మీద వత్తిడి!

అటో ఇటో తేల్చుకోవాలి!

నా రక్తంతో సవితకు లెటర్ రాశాను. జవాబు లేదు. నాకు టెన్షన్ పెరగ సాగింది.

ఇంక లెటర్‌లు లాభం లేదని ఎన్నో రిహా ర్సల్స్ వేసుకుని ఒక సాయంత్రం ధైర్యంగా ఆమెకు ఎదురు పడ్డాను. "నేను మిమ్మల్ని మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను"—చాలా స్థిరంగా, ఎలాంటి ఎమోషన్లూ లేకుండా చెప్పాను.

ఆమె ఏమీ మాట్లాడలేదు. మౌనంగా వెళ్ళి పోయింది.

ఒక్కసారిగా భయంకరమైన నిరాశ ఆవరించింది. ఆమె నన్ను ప్రేమించటంలేదన్న విషయం నిర్ధారణ అయినట్లే! లేకుంటే ఏమైనా మాట్లాడేది కదా? కనీసం చల్లగా నవ్వనైనా నవ్వేది.

ఆ రాత్రి నేను నరకం అనుభవించాను. ఒక ఆశల సౌధం కూలిపోవటం స్పష్టంగా తెలుస్తూంది. కానీ ఏమీ చేయలేను. నిస్సహాయత, దుఃఖం!

ఆ మరుసటి రోజు వాళ్ళ అన్న తన గ్యాంగ్‌ని వెంటేసుకుని వచ్చాడు. "ఇంకోసారి మా చెల్లెలుతో మాట్లాడావంటే, నీ కాళ్ళూ, చేతులూ తిన్నగా వుండవ్" — అని హెచ్చరించాడు.

నేను మౌనంగా వెనక్కి వచ్చేశాను.

ముందు పునాది బలంగా వుండాలని నాకు తెలుసు. సవిత నన్ను ప్రేమించాలేగానీ, వాళ్ళ అన్ననూ, వాడి గ్యాంగ్‌నీ శంకరగిరి మాన్యాలు పట్టించడం ఎంతసేపు?

మరుసటి రోజు నేను కాలేజ్ కెళ్తుండగా, ఆమె దూరంగా వస్తూ కన్పించింది. ఆమె నిదానంగా నన్ను దాటిపోయింది.

నన్నొక రకమైన స్తబ్దత ఆవరించింది.

కొంచెం దూరం వెళ్ళి ఆమె మళ్ళీ వెనక్కి తిరిగి రాసాగింది.

నా కళ్ళలో మళ్ళీ కాంతి రేఖలు మొలకెత్త సాగాయి.

సవిత నా దగ్గరగా వచ్చింది. నా గుండె రెట్టింపు వేగంతో కొట్టుకోవటం నాకు తెలుస్తూనే వుంది.

"ఆదివారం రేపు... మ్యాట్నీకి రండి. వర్తకి దగ్గర... ఎదురుచూస్తుంటాను" అంది క్లుప్తంగా. మళ్ళీ మెరుపు మెరిసినట్టు వెళ్ళిపోయింది.

ఆ మరుసటి రోజే ఆదివారం.

సరిగ్గా ఆమె చెప్పిన సమయానికే వెళ్ళాను. ఆమె నా కన్నా ముందే వచ్చింది. ఒక టికెట్ నా కిచ్చి, తాను ముందే లోపలికి వెళ్ళిపోయింది. ఇద్దరం ఒకే సారి కలిసిపోవటం ఎలాంటి గొడవలకైనా దారి తీయవచ్చని ఆమె భావించి వుండొచ్చు.

ఆ సినిమా వచ్చి చాలా రోజులవటం వల్ల పెద్దగా రష్ లేదు. ఆమె దగ్గరగా వెళ్ళి పక్క కుర్చీలో కూర్చున్నాను. సినిమా మొదలైంది. కొంచెం




అశ్వని హోమియో

హెయిర్ ఆయిల్

ఎన్నో విభిన్న రీతులలో స్వచ్ఛమైన కొబ్బరి నూనెతో తయారైనది.

● జుట్టు తెల్లబడటాన్ని, రాలిపోవ డాన్ని అరికడుతుంది.

● జుట్టు ఒత్తుగా మృదువుగా ఆరో గ్యంగా పెరిగేందుకు సహకరిస్తుంది.

● జిడ్డులేనిది, మెదడును చల్ల బరిచేది.

● వేలాది మందిచే ఉపయోగించబడి, ప్రశంసలు పొందినది. ఇంటిల్లిపాది వాడేది. ఈరోజే మీరు ప్రయత్నించండి.

అశ్వని నిజాలు

ఒక సంవత్సర క్రితం నాకు జుట్టు రాలుతు వుండేది. మరియు తలనొప్పితో బాధపడేవాడిని. రకరకాల హెయిర్ ఆయిల్స్ వాడినాను. అయినా ఫలితం లేదు. కాని ఆ తరువాత అశ్విని హెయిర్ ఆయిల్ వాడిన 2-3 వారాలలోనే తలనొప్పి తగ్గడమేకాక జుట్టు రాలుట కూడా ఆగినది. ఒక సంవత్సరం వాడిన తరువాత నా భార్య తల ముందు భాగంపై క్రొత్త జుట్టు రావడం మొదలైనది. మా కుటుంబ సభ్యు లందరు ఈ హెయిర్ ఆయిల్‌నే వాడుతు న్నారు. సరసమైన ధరలో లభిస్తున్న ఈ అశ్విని హెయిర్ ఆయిల్ అన్ని కుటుంబాల వారు వాడతగినది.

సయ్యద్ హబీబ్ అలి
పార్టనర్, మోడన్ టూరిస్ట్స్,
హైదరాబాద్-12

సోల్ డిస్ట్రిబ్యూటర్స్ ఆంధ్రప్రదేశ్‌కు:
వజ్ర మార్కెటింగ్ అసోసియేట్స్
5-283, మూసాపేట
హైదరాబాదు - 500 018

"ప్రతిఒక్కరి మదిలో నిలిచే పేరు"

పట్టణాల వారీగా స్టాకిస్టులు/డిస్ట్రిబ్యూటర్లు కావలెను.

CONNOISSEUR North Star

మామూలు సంభాషణలయ్యాక, "నన్ను పెళ్ళి చేసుకుంటావా?" అంది మాటేగా.

ఆ చీకట్లో కూడా ఆమె కళ్ళలో నీళ్ళు స్పష్టంగా కన్పించాయి. ధైర్యం చెప్తున్నట్లు ఆమె చేయి మీద చేయి వేసి అడిగాను "—ఇంట్లో ఏమైనా గొడవలు జరిగాయా?"

"అవును" ఆమె గొంతు దుఃఖంతో వణికింది.

నా మనసంతా ఒక కలవరం వెల్లరేగింది.

ఆమె నిదానంగా చెప్పుకొచ్చింది. వాళ్ళ నాన్నకి ఈ గొడవ తెలియటం — అతను ఆమెను కొట్టటం — ఇంట్లో అశాంతి! అన్నీ — అన్నీ చెప్పింది!

ఆమె భుజం మీద చేయి వేసి దగ్గరగా తీసుకున్నాను. తల నా భుజం మీద ఆనించి ఆమె ఏడవసాగింది.

నేను ఓదార్చే ప్రయత్నమేం చేయలేదు. కళ్ళ నీళ్ళతో సగం భారం పోతుందని నాకు తెలుసు! తెర మీద ఏవో దృశ్యాలు కదుల్తూనే వున్నాయి. మేం వాటిని పట్టించుకోవటం మానేశాం.

అంతవరకూ ఆమె ప్రేమ కోసం తప్పించాను. అప్పుడామె కనికరించలేదు. అలాంటిది, ఏకంగా "పెళ్ళి చేసుకుంటావా?" అని అడగటం నా ఊహ కందని విషయం.

కత్తి మీద నిలబడి నిర్ణయం తీసుకోవాలి.

ఆమె కోసం నేను తపించిన రోజులు గుర్తొచ్చాయి. ఆమె నా గురించి ఇప్పుడనుభవించిన బాధలు ఆమె మీద ఆర్ద్ర భావాన్ని పెంచుతున్నాయి. నాలో ఒక రకమైన తెగింపు వచ్చింది.

నా స్పర్శే ఆమెకి నా నిర్ణయాన్ని చెప్పింది.

"మన పెళ్లి అయ్యాక, వేరే వూరు వెళ్ళిపోదాం" అన్నాను. 'మన', 'పెళ్ళి' అన్న మాటలు నాకే కొత్తగా వున్నాయి.

"అలా అయితే, మా ఇంటి నుంచి ఏమైనా డబ్బు తేవాలా?" అడిగింది కళ్ళు తుడుచుకుంటూ.

"అక్కర్లేదు. నా భార్యను పోషించలేని అసమర్థుడిని కాను నేను. అంత అవసరం అయితే, రాళ్ళు కొట్టయినా నిన్ను పోషిస్తాను" — చెప్పాను దృఢంగా.

ఇంక ఇప్పుడు మా పెళ్ళికి తగిన ప్లాన్ కావాలి. మేం ఇద్దరం మరుసటి రోజు కలవాలని నిశ్చయించుకున్నాం. ఒక ప్రణాళిక ఏర్పరచడానికి కొంచెం టైం కావాలి మరి. ఆ తరువాత విడివిడిగానే బయటి కొచ్చాం.

నా నిర్ణయాన్ని మా ఇంట్లో చెప్పాను. అందరూ కరెంట్ షాక్ కొట్టినట్టు ఉలిక్కి పడ్డారు. మళ్ళీ అందరూ అరవటం ప్రారంభించారు. ఎవరు ఏమన్నా, మా నాన్న నా నిర్ణయం కాదనడని నా నమ్మకం. రాత్రి నాన్నగారు ఆఫీస్ నుంచి వచ్చాక ఒంటరిగా ఆయనతో చర్చించాను.

"నీ పెళ్ళికి నేను మనస్ఫూర్తిగా అంగీకరించినా, ఈ విధంగా నీ చదువు ఆగిపోయి, నీ భవిష్యత్ దెబ్బతినటం నా కిష్టం లేదు" అన్నారు.

నేనీ విషయమూ ఇది వరకు ఆలోచించనదే!

"పెళ్ళి తరువాత కూడా నీవు చదువు కొనసాగిస్తానని మాటిస్తే, నేను అంగీకరించినట్టే" అన్నారు నాన్న.

"సరే" అన్నాను. నాకు కావలసింది సవిత నాది కావటం!

"అయితే నేనూ అంగీకరించినట్టే! ఇంకో మూడు రోజుల తరువాత, ఆ అమ్మాయీ, నువ్వూ, నేనూ కలిసి శ్రీశైలం వెడదాం. అక్కడే దేవాలయంలో మీ ఇద్దరికీ వివాహం జరిపిస్తాను" అన్నారు.

ఆనందంతో నోట మాట రాలేదు. నేను కోరుకున్న అమ్మాయి నా భార్య కాబోతూంది!

సరిగ్గా నిర్ణయించుకున్న రోజున, నేనూ, సవితా శ్రీశైలం వెళ్ళాం. మాతోపాటు రాజేష్ కూడా వచ్చాడు — నా బలవంతం మీదే!

అదే నేను చేసిన చిట్టచివరి పొరపాటు!

చివరి నిమిషంలో నాన్నగారికి సెలవు దొరకలేదు. గత్యంతరం లేని పరిస్థితిలో అతన్ని రమ్మన్నాను. ఇదే దురదృష్టం...

*           *           *

సూర్యోదయం అయింది.

ఒక సరికొత్త రోజుని చూస్తున్నట్టుంది. ఒకవైపు ఆనందం, ఇంకోవైపు టెన్షన్.

సవిత అద్భుతంగా తయారైంది. ఆమె ఆరోగ్యవంతమైన శరీరం మీద లేత ఎండ మెరుస్తూంది. ఎత్తైన వక్షోజాల మధ్య, పాపికొండల మధ్య గోదావరిలా బంగారు గొలుసు కదుల్తూంది. ఆమె ఎరుపు పెదవి తడి మీద సూర్యకిరణం ఇంద్రధనుస్సు సృజిస్తుంది. నిదానంగా దగ్గరకు తీసుకున్నాను.

ఆమె తలెత్తి చూసింది. ఒక రకమైన తృప్తి, కృతజ్ఞత ఆ చూపులో మిళితమై వున్నాయి. నాకు ఈ ప్రపంచాన్ని జయించినంత ఆనందం కలిగింది. వంగి ఎరుపు పెదవి మీద ముద్దు పెట్టుకున్నాను. ఆమె అభ్యంతరం చెప్పలేదు. తొలి ముద్దు!

ఇద్దరం గుళ్ళో దండలు మార్చుకున్నాం. చాలా సింపుల్‌గా మా పెళ్ళి అయిపోయింది. రాజేష్ బలవంతంగా మమ్మల్ని చాలా ఫోటోలు తీశాడు. అవన్నీ మా పెళ్ళికి గుర్తుగా వుంటాయని. రూంకి తిరిగొచ్చాం.

ఉదయం నుంచి భోజనాలు లేవు. ఆకలి కలవరపెట్టసాగింది. "నేను వెళ్ళి ఏమైనా తెస్తాను" అని బయటపడ్డాను. సగం దూరం వెళ్ళాక డబ్బులు రూంలోనే వున్నాయన్న విషయం గుర్తొచ్చింది. వెనక్కిరాసాగాను. దూరం నుంచే కన్పించింది — తలుపు వేసి వుండటం! నా మన సెందుకో కీడు శంకించింది. పరుగెత్తాను. దగ్గరయ్యే కొద్దీ లోపల నుంచి కేకలు విన్పించసాగాయి — సవితవి!

తలుపులు బాదాను. లోపల గడియ వేయటం వల్ల తెరుచుకోలేదు. తొందరగా ఏదో ఒకటి చెయ్యాలి! పెద్ద రాయి తీసుకొచ్చి బాదాను. గొళ్ళెం విరిగి పడింది. లోపలి దృశ్యం నాకు షాక్ అన్పించింది.

రాజేష్ ఇంత నికృష్టుడు అనుకోలేదు.

ఎంతో కష్టపడీ — మరెంతో మానసిక వేదన అనుభవించీ, — ప్రేమించుకున్న జంట మాది — పెళ్ళయి గంటైనా కాని అమ్మాయిని రేప్ చేయడానికి ప్రయత్నిస్తున్నాడు.

చేతిలో వున్న రాయి విసిరేశాను. దెబ్బకు రాజేష్ తల టెంకాయ పగిలినట్టు పగిలింది. మెదడు గదంతా విరజిమ్మింది. చివరగా అతను అరిచిన అరుపు గదిలో ప్రతిధ్వనించింది.

సవిత ఏడుస్తూ వచ్చి నా మీద వాలిపోయింది.

ఈ గోలకు చుట్టుపక్కల వాళ్ళు మూగారు. ఆ తరువాత సంఘటనలన్నీ మా ఇద్దరి స్పృహానిస్పృహల మధ్య నిమిషాల మీద జరిగాయి. పోలీసులు నన్ను అరెస్టు చేశారు. కేసు కోర్టుకు వెళ్ళింది.

"ఆయన కావాలని ఈ హత్య చేయలేదు. కేవలం నన్ను రక్షించటం కోసమే అతన్ని చంపాడు" — అని సవిత సాక్ష్యం చెప్పింది. కోర్టు దాన్ని నమ్మినా, మైనారిటీ తీరని అమ్మాయిని పెళ్ళి చేసుకున్నందుకు నాకు రెండేళ్ళు జైలుశిక్ష విధించింది.

నా జీవితం ఇంత ఘోరమైన మలుపు తిరిగినందుకు, అమ్మ పెద్దగా ఏడ్చింది. నాన్న కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

నా శిక్షా కాలంలో ఒక రోజు పాషా బాంబులాంటి వార్తతో వచ్చాడు. "సవితకు వాళ్ళ తల్లిదండ్రులు మరో పెళ్ళి చేస్తున్నారట". ప్రపంచం అంతా తిరుగుతున్నట్టు అన్పించసాగింది. సవిత అక్కడ ఎంత మానసిక వేదన అనుభవిస్తున్నదో తల్చుకుంటేనే నాకు రక్తం మరగసాగింది.

"దీన్ని ఎలాగైనా ఆపండని" నాన్నను ప్రాధేయపడ్డాను.

అయితే —

నాన్న అక్కడికి వెళ్ళేసరికే జరగాల్సిన ఘోరం జరిగిపోయింది — సవిత ఆత్మహత్య చేసుకుంది.

వేయి ఓల్టుల విద్యుత్ శరీరంలోకి ప్రవహిస్తున్నట్టు అన్పించసాగింది. ఇది నా జీవితంలో కోలుకోలేని దెబ్బ! కొందరు జీవితంలో ధైర్యం లేక ఏ పనీ చేయలేకపోతే, నేను చేసి కూడా "విధి" వల్ల జీవితాంతం దుఃఖంలోకి కూరుకుపోయాను. ■


రచయిత చిరునామా:

గొరావర్జుల శ్రీనివాసులు

**H.No.** 1-2-29/6,

సుభాష్ నగర్,

మహబూబ్‌నగర్ (జిల్లా) 509 001



కోరమాండల్ సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్